# ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన

**అంగీకార మరియు ప్రకటన పత్రం**

(నమోదుకు అనుమతించబడిన కాలవ్యవధిలో పథకంలో సభ్యులుగా చేరువారు పూర్తి చేయవలెను)

ఏజెన్సీ / బిసికోడ్

పొదుపు ఖాతా సం | | | | | | | | | | | | | | | | |

పథకంలో చేరిన తేదీ : 1 జూన్ / జులై / ఆగష్టు / సెప్టెంబర్, 2015

| | |
|---|---|
| 1. పూర్తిపేరు | 5. మొబైల్ / సంప్రదించటానికి నెంబరు |
| 2. చిరునామా | 6. ఆధార్ నెంబరు ఉంటే |
| 3. పుట్టిన తేదీ (కెవైసీ ప్రకారం) రోజు / నెల / సంవత్సరం | 7. ఏదైనా వైకల్యం ఉందా? ఉంటే వివరాలు |
| 4. ఈమెయిల్ ఐడి | 8. నామనిర్దిష్ట వ్యక్తి (నామినీ) పేరు, చిరునామా, మరియు వారితో ఉన్న బంధుత్వం |
| 9. సంరక్షకుని పేరు, చిరునామా, నామా నిర్దిష్ట వ్యక్తి (నామినీ) మైనర్ అయితే | |

- పై బ్యాంకు మాస్టర్ పాలసీ హొల్డర్‌గా నిర్వహించే "ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన"లో చేరడానికి అంగీకరిస్తున్నాను.
- మీ బ్యాంకులో ఉన్న నా పొదుపు ఖాతానుంచి రూ. 12/- (పన్నెండు రూపాయలు మాత్రమే), ఒకవేళ సేవాపన్ను ఉంటే దానితో కలిపి బీమా పథకంలో చేరుటకు ప్రీమియంగా చెల్లించడానికి మీకు ఈ రోజు అధికారమిస్తున్నాను. దీనిని ప్రతి సంవత్సరము మే 31వ తేదీలోపుగాని, ఆ తేదీన గాని నేను వద్దని సూచించేవరకు చెల్లించవచ్చు (వర్తించనవి కొట్టెయ్యండి). ఈ ప్రీమియం పన్నెండు రూపాయలను లేదా పథకంలో ఇది సవరించబడితే నాకు వెంటనే సమాచారమిచ్చి అటువంటి మొత్తాన్ని నాఖాతానుంచి మీరు చెల్లించవచ్చు.
- నేను మృతి చెందితే ఈ పథకం క్రింద లభించే ప్రయోజనాలు పైన చెప్పిన నామినీకి చెందాలని ప్రతిపాదిస్తున్నాను. ఒకవేళ నామినీకి 18 ఏళ్ళురాకముందు నేను మృతి చెందితే పథకం ద్వారా లభించే ప్రయోజనాలు ఇవ్వడానికి పైన తెలిపిన చట్టపరమైన సంరక్షకుడుని నియమిస్తున్నాను.
- మరే పొదుపు ఖాతాలోను నాకు ప్రధానమంత్రి సురక్ష యోజనలో బీమాలేదని తెలియచేస్తున్నాను. ఒకవేళ అటువంటిది ఉన్నట్లయితే, ప్రీమియం వాపసు చెల్లించనవసరం లేదు మరియు క్లెయింలు చెల్లించనవసరం లేదు.
- పథకంలో చేరిన తేదీ తర్వాతి నెల మొదటి తేదీ నుంచి బీమా వర్తింపుకు అంగీకరిస్తున్నాను.
- మాస్టర్ పాలసీ అమలయ్యే తేదీ తర్వాత పథకంలో చేరినా పూర్తి ప్రీమియం కట్టుటకు అంగీకరిస్తున్నాను.
- ప్రీమియం సక్రమంగా చెల్లిస్తూ వార్షిక పునరుద్ధరణ తేదీనాటికి నాకు 70 ఏళ్ళ వయస్సు వచ్చేవరకూ పథకంలో సభ్యత్వం కొనసాగించడానికి అంగీకరిస్తున్నాను.
- పై పథకంలోని నియమనిబంధనలకు కట్టుబడి ఉంటానని అంగీకరిస్తున్నాను.

ప్రధానమంత్రి సురక్షబీమా యోజనలో నా నమోదు వివరాలను బ్యాంకు వారు అవసరమైన విధంగా ......................................................................(బీమా కంపెనీ పేరు)వారికి తెలియజేయడానికి అంగీకరిస్తున్నాను.

పైన తెలిపిన విషయాలన్నీ వాస్తవమైనవని, ఈ వివరాల ఆధారంగా పై పథకంలో చేరానని, పైన తెలిపిన సమాచారం అబద్ధమని తేలితే, ఈ పథకంలో నా సభ్యత్వం రద్దు చేయవచ్చని తెలియజేస్తున్నాను.

తేదీ

ఖాతాదారు సంతకం

సంతకం సరిచూసుకొనబడినది

తనిఖీ చేసిన బ్యాంకు అధికారి సంతకం

## రశీదు మరియు బీమా ధ్రువపత్రం

ప్రధానమంత్రి సురక్ష బీమా పథకంలో ..................................................................................బీమా కంపెనీ వారి ....................................................... మాస్టర్ పాలసీ ఆధార్ నంబరుతో (లభ్యమైతే) అనుసంధానించబడిన నంబరు ద్వారా చేరుటకు మా బ్యాంకులో ........................................................................................................... నుంచి "అంగీకార మరియు ................................................ నెం. పొదుపుఖాతా కలిగిన శ్రీ / శ్రీమతి ........................................................................................................

ప్రకటన పత్రం" మరియు సదరు ఖాతానుంచి 'ఆటో డెబిట్ అధీకృత పత్రం' తీసుకున్నాము. ఖాతాదారు అందించిన సమాచారం వాస్తవాల ఆధారంగా మరియు ప్రీమియం చెల్లింపు ననుసరించి పథకం నిబంధనలకు లోబడి బీమా రక్షణ వర్తిస్తుంది.

**సీల్ మరియు అధీకృత బ్యాంకు అధికారి సంతకం**

---

## ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన నియమాలు

**పథకం వివరాలు :**

ఈ ప్రమాద బీమా పథకం ఒక ఏడాది కాలానికి వర్తిస్తుంది. ప్రతి సంవత్సరం పునరుద్ధరించుకోవచ్చు. ఈ పథకంలో బీమా రక్షణ ప్రమాదం కారణంగా సంభవించే హఠాన్మరణానికి గాని, అంగవైకల్యానికి గాని వర్తిస్తుంది. ప్రభుత్వరంగ సాధారణ బీమా కంపెనీలు (పిఎస్‌జిఐసిలు) మరియు అవసరమైన అనుమతులను పొంది, ఒకే విధమైన షరతులతో ఈ పథకాన్ని అందించే ఇతర సాధారణ బీమా కంపెనీలు బ్యాంకుతో అనుసంధానమై ఈ పథకాన్ని అమలు చేస్తాయి. బ్యాంకులు తమ ఖాతాదారుల కోసం ఈ పథకాన్ని అందించుటకు ఏ బీమా కంపెనీ భాగస్వామ్యంతోనైనా నిర్వహించుటకు స్వేచ్ఛ కలిగి ఉన్నాయి.

**పథకం వర్తింపు :**

ఈ పథకం అమలు చేసే బ్యాంకులో పొదుపు ఖాతా ఉన్న 18సం॥ నుంచి 70సం॥ల మధ్య వయస్సు కలిగిన ఖాతాదారులందరికీ ఇది వర్తిస్తుంది. ఒకే బ్యాంకులో కాని, ఇతర బ్యాంకుల్లో కాని ఒక వ్యక్తికి ఎక్కువ పొదుపు ఖాతాలున్నచో, ఒకే ఖాతా ద్వారా మాత్రమే ఈ పథకంలో చేరవచ్చు. బ్యాంకు ఖాతాకు ఆధార్ కార్డు ప్రాథమిక కెవైసిగా ఉంటుంది.

**నమోదు విధానం / కాలవ్యవధి :**

బీమా రక్షణ ఒక ఏడాదికి వర్తిస్తుంది. రక్షణ కాలవ్యవధి జూన్ 1వ తేదీనుంచి మే 31తేదీవరకు ఉంటుంది. ప్రతి సంవత్సరము మే 31వ తేదీన నిర్దేశిత దరఖాస్తును సమర్పించి పథకంలో చేరవచ్చు / పొదుపు ఖాతానుంచి ఆటో డెబిట్ ద్వారా ప్రీమియం చెల్లింపు చేయవచ్చు. నమోదు కావడానికి మొదటి ఏడాది ఆగష్టు 31, 2015 వరకు వ్యవధి ఉంటుంది. పథకం ప్రవేశపెట్టిన తొలిఏడాది భారత ప్రభుత్వం మరో మూడునెలల పాటు అంటే నవంబరు 30, 2015 వరకు నమోదుకు అవకాశం ఇవ్వవచ్చు. వార్షిక ప్రీమియంను చెల్లించి ప్రత్యేక నియమ నింబంధనలకు లోబడి ఈ పథకంలో చేరవచ్చు. గత అనుభవాల దృష్ట్యా షరతులు, నిబంధనలు పునర్వ్యవస్థీకరిస్తూ పథకం కొనసాగింపుకులోబడి ఖాతాదారులు పథకంలో చేరడానికి కాలపరిమితి లేని / దీర్ఘకాలిక అంగీకారాన్ని / ఆటో డెబిట్ అధికారాన్ని బ్యాంక్ కు ఇవ్వవచ్చు.

ఈ పథకం నుంచి ఎప్పుడైనా వైదొలగిన వ్యక్తులు పై పద్ధతిలో మళ్ళీ ఈ పథకంలో చేరవచ్చు. పథకం కొనసాగుతున్నప్పుడు ప్రతియేడాది అర్హులైన కొత్తవారు చేరవచ్చు. అలాగే ప్రస్తుతం అర్హత ఉండి ఇదివరకు పథకంలో చేరనివారు కూడా ఈ పథకంలో భవిష్యత్తులో చేరవచ్చు.

**ప్రయోజనాలు : కింది పట్టికలో ఇచ్చిన విధంగా ఉంటాయి.**

| ప్రయోజనాల పట్టిక | బీమా మొత్తం |
|---|---|
| ఎ) మృతి | రు. 2 లక్షలు |
| బి) రెండు కళ్ళు గాని రెండు చేతులుగాని, రెండు పాదాలు గాని పూర్తిగా నష్టపోయినా ఒక కన్ను పూర్తిగా చూపుకోల్పోయి మరియు చేయి లేదా పాదం పనిచేయకపోయినా | రు. 2 లక్షలు |
| సి) ఒక కన్ను లేదా ఒక చెయ్యి లేదా పాదం పూర్తిగా పని చేయకపోయినప్పుడు | రు. 1 లక్ష |

**ప్రీమియం :**

ఒక వ్యక్తికి ఏడాదికి రూ. 12/- ఈ పథకం కింద వార్షిక బీమా రక్షణ కాలానికి ఒకేసారి జూన్ 1వ తేదీనగాని, అంతకు ముందుగాని, బ్యాంకు ఖాతానుంచి ఖాతాదారు చెల్లించవలసిన ప్రీమియంను ఆటో డెబిట్ పద్ధతిలో వసూలు చేస్తారు. అయితే ఆటో డెబిట్ జూన్ 1 తరువాత జరిగితే ఆ తరువాతి నెల 1వ తేదినుంచి బీమా రక్షణ వర్తిస్తుంది.